క్లుప్తంగా

బిల్లులు మంజూరు చేయాలి



నిజామాబాద్ రూరల్: పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు కోరారు. ఈసందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాజా మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు 2023–24 సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నుంచి కేటాయించిన నిధులను విడుదల చేయాలని కోరారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే వారిని రెగ్యులర్ చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు డిక్లెర్ చేశాకే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, సన్మానించారు.

మతపరమైన విభేదాలు లేవు

ఇందల్వాయి: సిర్నాపల్లి గ్రామంలో కొన్ని రోజులుగా మతపరమైన అల్లర్లు జరుగుతున్నాయని వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని గ్రామస్తులు సోమవారం తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యను అందరం ఐక్యంగా ఉండి పరిష్కరించుకున్నట్లు తెలిపారు. ఇకపై కూడా ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా సామరస్యంగా ఉండాలని తీర్మానించుకున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జేసీఐ ఇందూరుకు అవార్డులు

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి జరిగిన 'ట్రినిటీ మిడ్ కాన్ఫరెన్స్‌లో జేసీఐ ఇండియా జోన్ 12 , రీజియన్–బీ ఉపాధ్యక్షుడు దిలీప్ మల్లా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన క్లబ్బులకు అవార్డులు ప్రదానం చేశారు. అందులో భాగంగా జేసీఐ ఇందూర్‌కు రైస్ అప్ అవార్డుతో పాటు, నేషనల్ ఫ్లాగ్షిప్, ఉత్తమ రిపోర్టింగ్ పురస్కారాలు అందజేశారు. వ్యక్తిగత విభాగంలో ఉత్తమ ప్రెసిడెంట్‌గా జేసీఐ ఇందూర్ అధ్యక్షురాలు గౌతమి, ఉత్తమ కార్యదర్శిగా జైపాల్, ఉత్తమ మహిళా సభ్యురాలిగా తేజస్వి, నూతన సభ్యుడిగా యశ్వంత్‌లకు అవార్డులు లభించాయి. ఉత్తమ జోన్ అధికారిగా జిల్కర్ నయన్‌కు జోన్ 12, రీజియన్ ఏ ఉపాధ్యక్షుడు సంకీత్ జైన్ స్పెషల్ అవార్డ్ అందజేశారు. వేణుగోపాల్, జిల్కర్ నిపున్, చేకృత్, మధు పాల్గొన్నారు.

నియామకం

నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ జిల్లాకు చెందిన నేనవత్ శ్రీహరి నాయక్‌ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షుడు సభావాట్ రాములు నాయక్ నియమించారు. హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం ఆయనకు నియామకపత్రాన్ని రాములునాయక్ అందజేశారు.

నగరంలో రేపు జిల్లా సదస్సు

నిజామాబాద్ సిటీ: 1970 జూన్ 25 నాటి ఎమర్జెన్సీ పరిస్థితులను వివరిస్తూ ఈనెల 25న నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సదస్సు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. నాటి ప్రధాని ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్య హక్కులను కాలరాసినట్లే ప్రస్తుత ప్రధాని నరేంద్రమోదీ అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలను కొనసాగిస్తున్నారన్నారు. సదస్సుకు ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, సుజాత, విగ్నేష్ రాజు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి



నిజామాబాద్‌అర్బన్: బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులకు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు విద్యార్థులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

కొడుకు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదు..
తన చిన్నకుమారుడు భూమేష్, కోడల్ విద్యలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అర్సపల్లికి చెందిన కులాచారి నడిపి నాగయ్య పేర్కొన్నాడు. ఈమేరకు ఆయన సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

మల్టీప్లెక్స్ తనిఖీ



ఖలీల్‌వాడి: నగరంలోని సినిమా థియేటర్లు, మల్టీప్లెక్స్‌లను సోమవారం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీ చేశారు.ఉషా మయూరి మల్టీప్లెక్స్, దేవి రోడ్డులోని పీవీఆర్ సినిమా భవనాలను తనిఖీ చేసి, ఫైర్ సెఫ్టీ పరిశీలించారు. జి ల్లా అగ్నిమాపక అధికారి పరమేశ్వర్, స్టేషన్ ఎస్ఎఫ్ఏ శంక ర్,రూరల్ ఎస్ఎఫ్ఏ విక్రమ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి
- నగరంలోని ధర్మపురి హిల్స్‌లో కమిషనర్‌తో కలిసి పర్యటన



ధర్మపురి హిల్స్‌లో పర్యటిస్తున్న కలెక్టర్

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌తో కలిసి సోమవారం ఉదయం నగరంలోని పలు కాలనీలను కలెక్టర్ తనిఖీ చేశారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీలో ఎదురైన సమస్యలను తెలుసుకున్నారు. ధర్మపురిహిల్స్‌లో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నాయి? ఎంత మందికి ఇప్పటివరకు మంజూరయ్యాయనే వివరాలను వార్డ్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. రేకులషెడ్లు, తాత్కాలిక గృహాల్లో నివాసముంటున్న వారిలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం పొందిన 26 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎటువంటి సమస్యలున్నా పరిష్కరిస్తామన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్లు బాలరాజు, విజయ్‌కాంత్, సర్వేయర్లు స్వప్న, ప్రశాంతి, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ ఏఈలు పావని, సాల్మన్, శానిటరీ ఎస్సై శ్రీకాంత్ ఉన్నారు.

వాతావరణ మార్పులపై అవగాహన కలిగి ఉండాలి
నిజామాబాద్‌అర్బన్: వాతావరణ మార్పులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ(



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, తదితరులు

ఎన్ఎస్‌పీసీ) పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగరంలోని అన్ని విద్యాసంస్థలు ఈ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జూలై 1నుంచి పోటీలు ప్రారంభవుతాయన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, డీఆర్‌డీవో సాయగౌడ్, డీఈవో అశోక్, జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్, గోవర్ధన్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల నిరసన



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఫైనాన్స్ బిల్లుకు వ్యతిరేకంగా జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ పాత పెన్షనర్లు, కొత్త పెన్షనర్లు అని రెండుగా విభజించి 1.1.2026కు ముందు రిటైర్ అయిన ఉద్యోగులకు ఆ తర్వాత మంజూరు చేసే పీఆర్‌సీ, డీఏలు ఇవ్వబడవని మార్చి 2023లో పార్లమెంట్‌లో ఫైనాన్స్ బిల్లు పాస్ చేశారన్నారు. దీంతో రిటైర్ ఉద్యోగులకు పెన్షన్ తప్ప ఒక్క పైసా కూడా భవిష్యత్తులో పెరగదన్నారు. కేంద్రం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. అనంతరం బిల్లుకు వ్యతిరేకంగా ప్రధానమంత్రికి పంపించే లేఖను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ, భోజాగౌడ్, కోశాధికారి ఆశయ్య, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ రూరల్: పాంగ్రా శివారులోగల బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ భవనంలో సోమవారం బంజార(లంబాడ) విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దశరథ్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా శివలాల్, కోశాధికారిగా భోజారాం, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వెంకటయ్య,లచ్చిరాం,బల్‌రాం, గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంగాధర్, జాయింట్ సెక్రెటరీగా దేవుల, భీంసింగ్, రాంసింగ్, హరిసింగ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శంకర్, మారుతి, అడ్వయిజర్లుగా శంకర్, చతుర్‌సింగ్, రామారావు, తారాచంద్, బన్సిలాల్, బాల్‌సింగ్, కన్నయ్యలాల్ ఎన్నికయ్యారు.

బంజారా సేవా సంఘం..



డిచ్‌పల్లి: మండల బంజారా సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాథోడ్ జగదీష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సురేష్, ఉపాధ్యక్షుడిగా సేవాలాల్, ప్రధాన కార్యదర్శిగా శంకర్,జాయింట్ సెక్రెటరీలుగా సుధాకర్, బిక్యా, కోశాధికారిగాప్రకాష్, కల్చరల్ సెక్రటరీగా బీమా, కార్యవర్గ సభ్యులుగా సర్దార్, రఘునాథ్, మోహన్, బి.గోపాల్, రఘు, సుదర్శన్‌ను ఎన్నుకున్నట్లు సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్ తెలిపారు. ఎన్నికల అధికారిగా బాబూరామ్ నాయక్, పరిశీలకులుగా బదావత్ గోపాల్ వ్యవహరించారు. ఎన్నికల్లో మండలంలోని 14 గిరిజన తండాల పెద్దమనుషులు, కారోబార్లు పాల్గొన్నారు.

తెయూలో ఒలింపిక్ డే రన్



ఒలింపిక్ డే రన్‌లో పాల్గొన్న విద్యార్థులు

తెయూ(డిచ్‌పల్లి): ప్రపంచ ఒలింపిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం తెలంగాణ యూనివర్సిటీలో ఒలింపిక్ డే రన్ నిర్వహించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి ప్లే గ్రౌండ్ వరకు రన్ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత గొప్ప ఈవెంట్ ఒలింపిక్స్ అని అన్నారు. వర్సిటీ విద్యార్థులు క్రీడాపోటీల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ జీ బాలకిషన్, వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కే రవీందర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ చక్రవర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



నగరంలో మాట్లాడుతున్న సీఐ పరమేశ్వర్



ధర్పల్లి మండల కేంద్రంలో..

నిజామాబాద్‌అర్బన్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల నిరోధక సంస్థ యాంటీ నార్కోటిక్ బ్యూరో నిజామాబాద్ సీఐ పరమేశ్వర్ అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరమేశ్వర్ మాట్లాడారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం నిషేధించడానికి కృషి చేస్తున్నామన్నారు. సమాజంలో ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినా లేదా వాడుతున్నట్లు తెలిస్తే 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కి అలవాటు పడి మానసికంగా కుంగిపోయిన వారిని, రుగ్మత నుంచి బయట పడేందుకు కౌన్సెలింగ్‌తో కృషి చేస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ బుద్ధిరాజు మాట్లాడుతూ.. విద్యార్థినులు సమాజంలో మాదక ద్రవ్యాల నిరోధక వ్యాప్తి కోసం చేయాల్సిన కృషిని వివరించారు. అనంతరం సీఐ వారితో ప్రతిజ్ఞ చేయించారు. రెండో టౌన్ ఎస్సై ఇమ్రాన్, మాదక ద్రవ్యాల నిరోధక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వసీం, పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని గడ్డమీదితండాలో డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై రామ్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు యువత బానిస అయితే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. యువత, విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాల్లో తలదూర్చి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం తండాలో ర్యాలీ నిర్వహించారు.

ధర్పల్లి: మండల కేంద్రంలో సోమవారం పోలీసులు మార్నింగ్ వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను పోలీసులు వారికి వివరించారు. ఎస్సై రామకృష్ణ , వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరాలయంలో జిల్లా జడ్జి పూజలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో సోమవారం స్వామివారికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరతలక్ష్మీ–రామకృష్ణ దంపతులు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జి దంపతులకు పూజారులు పూజవస్త్రాలను ప్రదానం చేసి ఆలయ చరిత్రను వివరించారు.

స్టేడియం నిర్మాణానికి అధికారికంగా ఎస్టిమేషన్ వేయాలి

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో స్టేడియం నిర్మాణానికి సంబంధించి అధికారికంగా ప్రతిపాదనలు, ఎస్టిమేషన్ వెంటనే రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ పంపించాలని అథ్లెటిక్స్ జాతీయస్థాయి గోల్డ్ మెడలిస్టు సయ్యద్ ఖైసర్ కోరారు. ఈమేరకు సోమవారం ఆయన జిల్లా డీవైఎస్‌వో ముత్తెన్న, ఆర్‌అండ్‌బీ డిప్యూటీఈఈ ప్రవీణ్‌లకు వినతిపత్రం అందజేశారు. కొన్ని క్రీడా సంఘాలు అధికారులను తప్పుదోవ పట్టించేలా స్టేడియం నిర్మిస్తున్నామని, నిధులు వచ్చాయంటు, కొలతలు తీసి అందరిని ఆగమాగం చేస్తున్నారన్నారు. వాస్తవానికి జిల్లాలో నూతన స్టేడియం నిర్మాణానికి ఇప్పటి వరకు ఒక్క రూపాయి రాలేదని ఆయన అన్నారు.

క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహం



షేక్ నేహాను అభినందిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఒలింపిక్ క్రీడల్లో బహుమతులు సాధించడమే లక్ష్యంగా తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఇటీవల ఖజకిస్తాన్‌లో జరిగిన వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన షేక్ నేహా గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించింది. ఈసందర్భంగా సోమవారం ఆమెకు బోర్గాం(పి) చౌరస్తాలో ఎమ్మెల్యే స్వాగతం పలికి అభినందించారు. అనంతరం జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ.. నేహా మరిన్ని పోటీల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు. సన్మానించి, రూ.10వేల నగదును అందజేశారు. నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కెతావత్ యాదగిరి, ఉమ్మాజి నరేష్, సాయిరెడ్డి, మహేందర్, వంశీ పాల్గొన్నారు.

సంక్షిప్తం

సిరికొండ వీడీసీ ఎన్నిక
సిరికొండ: సిరికొండ నూతన గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గంను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. చైర్మన్‌గా ఇందూర్ స్వామి, వైస్ చైర్మన్‌గా రామస్వామిగౌడ్, క్యాషియర్‌గా బాలయ్య, కార్యదర్శిగా కుమ్మరి గంగాధర్, సలహదారులుగా మంగళి మోహన్, ఈర పెద్ద బాబుల్, రైటర్‌గా వాల్గోట్ సాయికుమార్ ఎన్నికయ్యారు.

ఎల్‌వోసీ అందజేత
ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన బొల్లారం నర్సయ్య అనారోగ్యానికి గురయ్యాడు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్పందించి సోమవారం రూ.3 లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు ఆర్మూర్ బాలరాజ్, పోతన్న, ప్రతాప్ గౌడ్ తదితరులు ఉన్నారు.

చేతిరాత పుస్తకాలు పంపిణీ
మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం జిల్లా బాల సాహిత్య సంస్థ అధ్యక్షుడు, సిర్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ తెలుగు ఉపాధ్యాయుడు కాసర్ల నరేష్‌రావు రూ.4వేల విలువైన చేతిరాత పుస్తకాలను అందజేశారు. ఉపాధ్యాయులు రాము, వసంత ఉన్నారు.

వేతనం రూ.26వేలు ఇవ్వాలి
నిజామాబాద్ సిటీ: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ కోరారు. జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆశా వలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.నాయకులు రేణుక,బాలమణి, తనుజ, సుజాత, లక్ష్మి, సునీత, అనురాధ, వసంత, సునీత, నర్మదా, గోదావరి పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందించారు. నాయకులు కుషాల్, నవీన్, సంజయ్, టోకు, సంతోష్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి
నిజామాబాద్ రూరల్: తమకు భూ పరిహారం చెల్లించాలని ఖానాపూర్ రైతులు సోమవారం కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్టు
నిజామాబాద్ రూరల్: మండల పరిధిలోని గొల్లగుట్ట అటవీ ప్రాంతంలో పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి ఏడు సెల్‌ఫోన్లు, రూ.లక్ష రెండువేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు తెలిపారు.

దాడి కేసులో పలువురి రిమాండ్
ధర్పల్లి: మండలంలోని కొటాల్‌పల్లిలో నాలు గు రోజుల క్రితం అటవీ భూమిని చదును చేస్తుండగా అడ్డుకున్న అటవీ అధికారులపై దాడి చేసిన వారిలో పలువురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ సోమవారం తెలిపారు. దాడి కేసులో 11 మందిపై కేసు నమోదు చేయగా వారిలో నలుగురిని శనివారం రిమాండ్‌కు పంపారు. పరారీలో ఉన్న ఏడుగురిని హోన్నాజీపేట్ బస్టాండ్‌లో సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠ్య ప్రణాళికలతో బోధన సులభతరం

- జిల్లా విద్యాశాఖ అధికారి పీ అశోక్



వార్షిక ప్రణాళికలను ఆవిష్కరిస్తున్న డీఈవో అశోక్

నిజామాబాద్‌అర్బన్: ఆరు నుంచి పదో తరగతి వరకు అమలు చేస్తున్న పాఠ్య ప్రణాళికలు బోధనను సులభతరం చేసి, పటిష్టమైన పాఠ్య నిర్వహణకు దోహదం చేస్తాయని డీఈవో అశోక్ తెలిపారు. రాష్ట్రీయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు, హిందీ, ఉర్దూ పాఠ్య ప్రణాళికలు, వార్షిక ప్రణాళికలను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇటీవల వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామని, ప్రస్తుతం వాటి అమలు పాఠశాలల్లో జరగాలని దానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పండిత పరిషత్ చొరవచూపి మాడల్ ప్రణాళికలు రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పండిత పరిషత్ అధ్యక్షుడు జమీలుల్లా, ప్రధాన కార్యదర్శి రమణ చారి, తెలుగు, హిందీ ,ఉర్దూ విషయ నిపుణులు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, పీ సంధ్యారాణి, ఆర్ ప్రవీణ్ కుమార్, బీ ప్రవీణ్ కుమార్, షేక్ వహీద్ అహ్మద్, ఎంఏ అజీమ్, ఆర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ ధ్యేయంగా బీజేపీ పాలన



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా పని చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నగరంలోని సందీప్‌గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ వంటి మహనీయుల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు అమల్జేస్తుందన్నారు. నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, న్యాలం రాజు, స్రవంతిరెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పంచరెడ్డి ప్రవళిక, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంఘాల బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఆర్‌పీ దుర్గ

డిచ్‌పల్లి: మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) బలోపేతానికి గ్రామ సంఘం పాలకవర్గం సభ్యులు కృషి చేయాలని సెర్ప్ ఏపీడీ మధుసూదన్ సూచించారు. డిచ్‌పల్లి మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం మండలంలోని 15 గ్రామాలకు సంబంధించి ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, కార్యదర్శులు, కోశాధికారులకు వారి విధులు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ.. అర్హత కలిగిన మహిళలను సంఘాల్లో సభ్యులుగా చేర్పించాలన్నారు. సంఘ సభ్యులకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు రికవరీ బాధ్యతలు తీసుకోవాలన్నారు. గ్రామ సంఘాల పాలకవర్గాల సభ్యుల విధులు, బాధ్యతలపై సీఆర్‌పీ దుర్గ శిక్షణ నిచ్చారు. డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం రజిత, గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



సమ్మె నోటీసును అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: జూలై 9న కార్మికులు నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శివ ప్రసాద్, జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు సమ్మె నోటీస్‌ను అందజేశారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమయ్య, జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఆర్జిత సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు స్వరూప,వెంకటేష్, రాధాకుమార్, కవిత, రాజు, పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



డిచ్‌పల్లి: ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని డిచ్‌పల్లి ఎంపీడీవో బుక్య లింగం నాయక్ అన్నారు. మండలంలోని నడిపల్లిలో సోమవారం ఆయన పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇళ్లు లేని 76 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, ఇబ్రహీం, శ్రీనివాస్‌గౌడ్, ధన్‌రాజ్, జూనియర్ అసిస్టెంట్ రజత్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,800	వెండి(కిలో)	1,11,000
22 క్యారెట్స్	91,205		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోజగడ్డ	10	20
వంకాయ	30	60	గోబిపువ్వు	40	60
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	70

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 కుబేర(తెలుగు)-1.30, 7.30
- స్క్రీన్-2 కుబేర(తెలుగు)-11.00, 4.20, 10.30
- స్క్రీన్-3 8 వసంతాలు -4.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 ఎలియో(3డీ తెలుగు)-10.15
- ఎలియో(3డీ ఇంగ్లీష్)-4.20
- కుబేర(తెలుగు)-12.40, 6.45, 10.25
- స్క్రీన్-2 హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ తెలుగు)-10.05 గు)-10.05
- 8 వసంతాలు(తెలుగు)-12.50
- కుబేర(తెలుగు)-3.45
- సితారే జమీన్ పర్(హిందీ)-7.25, 10.50
- స్క్రీన్-3 కుబేర(తెలుగు)-10.00
- సితారే జమీన్ పర్(హిందీ)-1.40
- బాలేరినా(తెలుగు)-5.05
- 28 ఇయర్స్ లేటర్(ఇంగ్లీష్)-7.50
- సితారే జమీన్ పర్(తెలుగు)-10.30
- స్క్రీన్ -4 సితారే జమీన్ పర్ -10.05, 4.10
- 28 ఇయర్స్ లేటర్(ఇంగ్లీష్)-1.30
- 8 వసంతాలు(తెలుగు)-7.35, 10.30

విజయ్ కుబేర దేవి సితారే జమీన్ పర్
నటరాజ్ సితారే జమీన్ పర్ (హిందీ)
లలితామహల్ 8 వసంతాలు